ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



రాజన్న సిరిసిల్ల
5★★★ జిల్లా వార్తలు
శుక్రవారం 4 జూలై 2025

'ఆదర్శం'గా నిలిచారు..

- ఇల్లంతకుంట ఆదర్శ మండల సమాఖ్యకు జాతీయ స్థాయి 'ఆత్మ నిర్భర్ సంఘటన్' అవార్డు
- ఆగస్టు 15న దేశ రాజధానికి రావాలని ఆహ్వానం
- బ్యాంకు లింకేజీ రుణాలతో ఆర్థిక సాధికారత
- సమాఖ్యలో 1103 స్వశక్తి సంఘాలు.. 11వేల మంది సభ్యులు



సంఘాల సభ్యుల సమావేశం(ఫైల్)

ఇల్లంతకుంట ఆదర్శ మండల సమాఖ్య భవనం

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

ఆర్థిక రంగంలో ఇల్లంతకుంట అతివలు ఆదర్శంగా నిలిచారు. కుటుంబంతో పాటు వ్యాపార రంగాల్లోనూ రాణించగలమని ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య నిరూపించింది. దేశంలోనే 22 మహిళా సంఘాలను జాతీయ స్థాయిలో 'ఆత్మ నిర్భర్‌సంఘటన్' అవార్డుకు ఎంపిక చేయగా, తెలంగాణ రాష్ట్రం నుంచి రాజన్నసిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య అవార్డు సాధించింది. ఐకేపీ ద్వారా బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలు అందుపుచ్చుకొని వ్యాపార రంగాల్లో రాణిస్తున్న మహిళలు తెలంగాణలో ఇతర స్వశక్తి సంఘాలకు ఆదర్శంగా నిలిచారు. గురువారం కేంద్ర గ్రామీణఅభివృద్ధి శాఖ నుంచి రాష్ట్ర గ్రామీ ణాభివృద్ధి శాఖకు లేఖ అందింది. ఆగస్టు 15వతేదీన స్వాతంత్ర్య వేడుకల్లో ఎర్రకోటవద్ద నిర్వహించనున్న అవార్డుల ప్రదానోత్సవంలో ఆదర్శ మండల సమాఖ్య బాధ్యులు అవార్డును స్వీకరించనున్నారు. దేశవ్యాప్తంగా గ్రామీణ మహిళల జీవితాలను గణనీయంగా ప్రభావితం చేసిన స్వయంసహాయక బృందాలు, మండల సమాఖ్యల పనితీరును గుర్తించి దీనదయాళ్ అంత్యోదయయోజన జాతీయ గామీణ జీవనోపాధి మిషన్ 'ఆత్మనిర్భర్ సంఘటన్' అవార్డులతో ప్రోత్సహిస్తుంది. స్వయంసహాయక సంఘాలకు విశిష్ట సేవలందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక అవడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. అవార్డులకు దేశంలోని ఆరు రీజియన్ల పరిధిలో 22క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్లు (సీఎల్ఎఫ్)లు ఎంపిక చేశారు. సదరన్ రీజియన్ కింద తెలంగాణలో రాజన్నసిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట మండల ఆదర్శ సమాఖ్య రెండో స్థానంలో నిలిచి ప్రతిభ చూపింది.

విశిష్ట సేవలకు గుర్తింపు..

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంటలోని ఆదర్శ మండల సమాఖ్య స్వయం సహాయక సభ్యులకు విశిష్ట సేవలందిస్తోంది. ఆదర్శ మండల సమాఖ్య పరిధిలో 46విలేజ్ ఆర్గనైజేషన్‌లు ఉండగా, 1103 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. వీటి పనిధిలో 11వేల మందికి పైగా మహిళలు సభ్యులుగా ఉన్నారు. ఆదర్శ మండల సమాఖ్య ఆధ్వర్యంలో గత ఐదేళ్లకు పైగా ఎస్‌హెచ్‌జీ సభ్యులకు రుణాలు అందించడం, వాటిని క్రమం తప్పకుండా చెల్లించేలా చూడడం, సభ్యులకు బీమా కల్పించడం తదితర సేవలు అందిస్తోంది. ఎస్ హెచ్‌జీ సభ్యులు వివిధ వ్యాపారాల్లో రాణించేలా......

మిగతా 8లో

ఆర్ఐపై బదిలీ వేటు..

గంభీరావుపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : గంభీరావుపేట తహసీల్ ఆఫీస్‌లో రెవెన్యు ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న గోపికృష్ణ ఎల్లారెడ్డిపేట కు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆర్ఐ గోపికృష్ణను సిరిసిల్ల తహసీల్ కార్యాలయానికి బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక తహసీల్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలతో ఆర్ఐ దురుసుగా వ్యవహరిస్తున్నాడని ఇటీవల బీజేపీ మండల శాఖ మాజీ అధ్యక్షుడు గంట అశోక్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. దీంతో పైఅధికారులు గోపీకృష్ణ పని తీరుపై విచారణ చేపట్టి నివేదికను అందజేశారు. దీంతో ఆర్ఐ గోపికృష్ణపై బదిలీ వేటు పడింది. సిరిసిల్ల తహసీల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఆర్ ప్రశాంత్‌ను గంభీరావుపేట తహసీల్ ఆఫీస్‌కు ఆర్ఐగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

వీర్నపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ప్రధానోపాధ్యాయులు వెంగళ శ్రీనివాస్ అన్నారు. వీర్నపల్లి మండలం గర్జనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ ప్లాస్టిక్ రహిత దినోత్సవాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్‌వల్ల కలిగే నష్టాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రేమ్‌సాగర్, సుల్తాన్ శ్రీనివాస్, మంజుల, కవిత, రవినాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టా భూములను సాగు చేయవద్దని..
అటవీశాఖ అధికారులు బెదిరింపులు

- కలెక్టరేట్‌కు తరలివచ్చిన అనంతారం గ్రామస్థులు



కలెక్టరేట్‌కు తరలివచ్చిన అనంతారం గ్రామస్థులు

సిరిసిల్ల కలెక్టరేట్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పూర్వీకుల నుంచి సాగు చేసుకుంటున్న తమ భూములను సాగు చేయకుండా అటవీశాఖ అధికారులు అడ్డుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, దీనిపై కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలంటూ గ్రామస్థులు గురువారం కలెక్టరేట్‌కు తరలివచ్చారు. ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలోని నిరుపేద రైతులకు గ్రామ శివారులోని భూములను తాతలుముత్తాల కాలం నుంచి జీవనోపాధి కోసం సాగు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామని రైతులు తెలిపారు. ఇటీవల అటవీశాఖకు చెందిన భూలక్ష్మీ అనే అధికారి తమ భూములను సాగు చేయకుండా అడ్డుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. తాతల కాలం నుంచి పట్టాపాస్‌బుక్‌లు ఉన్నయని వాటిని అటవీశాఖ అధికారులకు చూపించినా పట్టించుకోవడం లేదని, ఈ భూములతోనే తమ బ్రతుకుదెరువు ఉందని, ఈ భూములను కోల్పోతే ఆత్మహత్యే శరణ్యమంటూ కలెక్టర్ సందీప్ కుమార్‌ఝాను కలిసి విన్నవించారు. తమ భూములను అటవీశాఖ అధికారులు తీసుకుండా చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అక్కెం రాజుకుమార్, అక్కెం కొమురయ్య, దారవేణి ఎల్లయ్య, మచ్చ దాసు, రాములు, జంగపెల్లి రామస్వామి, చోప్పరి ఎల్లయ్య, చోప్పరి తిరుపతి, చోప్పరి కనకవ్వ, గండికోట తిరుపతి, పోన్నవేని ఎల్లయ్య, అక్కెం మల్లేశం, దేవయ్య, పర్శరాములు, దేవయ్య, ఎల్లయ్య, మొండయ్య, భూచ్చవ్వ, బాలవ్వ తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ టూర్ ప్యాకేజీ బస్సు ప్రారంభం



టూర్ ప్యాకేజీ బస్సును ప్రారంభిస్తున్న డిపో మేనేజర్ ప్రకాష్‌రావు

సిరిసిల్ల టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం నుంచి యాదగిరిగుట్ట స్వర్ణగిరి స్పెషల్ టూర్ ప్యాకేజీ బస్సును గురువారం కొత్త బస్టాండ్ ప్రయాణ ప్రాంగణం ఆవరణలో ఆర్టీసీ డిపో మేనేజర్ ఏ ప్రకాష్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రకాష్‌రావు మాట్లాడారు. ప్రయాణికుల విజ్ఞప్తి మేర సిరిసిల్ల డిపో నుంచి త్వరలో మరికొన్ని స్పెషల్‌టూర్ ప్యాకేజీలను ప్రారంభిస్తామని అన్నారు. చిలుకూరు, భద్రచలం, పంచరామాలు వంటి దేవాలయాల సందర్శనకు కూడా టూర్ ప్యాకేజీకి కృషి చేస్తామని ఈప్రాంత ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణిస్తూ సురక్షితంగా ఇంటికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీఐ వర్జిలాల్, టీఐ-3 బాపు రెడ్డి, టీటీపీ చైర్మన్ రాంరెడ్డినాయక్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆందోళన

- బయటకు వెళ్లకుండా ముందస్తుగా గేట్‌కు తాళం



ప్లకార్డులతో ఆందోళన చేస్తున్న విద్యార్థినులు

తంగళ్లపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గిరిజన మహిళ డిగ్రీ కళాశాల ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు ప్లకార్డు ప్రదర్శిస్తూ ఆందోళనకు దిగారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలో గిరిజన మహిళా డిగ్రీ కళాశాల ఫైన్‌ఆర్ట్స్ విద్యార్థులు రెండవ రోజు ఆందోళన బాట పట్టారు. బుధవారం రోడ్డెక్కితే అధికారుల హామీతో ఆందోళన విరమించారు. సమస్యను పట్టించుకోవడం లేదంటూ విద్యార్థులు ప్లకార్డు ప్రదర్శిస్తూ రోడ్డుపైకి రావడానికి ప్రయత్నించగా ప్రధాన గేట్‌కు తాళంవేశారు. దీంతో కళాశాల ఆవరణలో గేట్‌ముందు బైఠాయించి ఆందోళన చేశారు. న్యాయం కావాలి.. అధ్యాపకులను నియమించాలని ప్లకార్డు ప్రదర్శించారు. గేట్ తాళం తీయాలని డిమాండ్ చేశారు. సుమారు గంట పాటు ఆందోళన చేశారు. రోడ్డెక్కితే అధికారులు హామీ ఇస్తే ఆందోళన విరమించామని ప్రస్తుతం అధికారులు పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆరోపించారు. విషయం తెలుసుకుని తహసీల్దార్ జయంత్‌కుమార్, ఎస్ఐ ఉపేంద్రచారిలు చేరుకుని విద్యార్థులను బుజ్జగించి ఆందోళన విరమింపజేశారు.

కాంగ్రెస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

ఇల్లంతకుంట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో శుక్రవారం జరిగే కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు ఉదయం 10గంటల వరకు బెజ్జంకి క్రాసింగ్ వద్దకు చేరుకోవాలని,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

త్వరలో రాజన్న ఆలయ విస్తరణ పనులు

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



మాట్లాడుతున్న తుని పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతిస్వామి

6

మహిళల భద్రతకు భరోసా..

- బాధితులకు అండగా షీ టీం బృందాలు



ఉపాధిహామీ మహిళలకు అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు(ఫైల్)

8

హామీల అమలు కోసం ఆటో డ్రైవర్ల భిక్షాటన



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న ఆటోడ్రైవర్లు

సిరిసిల్ల టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేస్తూ గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్యాసింజర్ ఆటో డ్రైవర్లు భిక్షాటన చేశారు. స్థానిక పాత బస్టాండ్ ఆటో స్టాండ్ వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆటోడ్రైవర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన మహాలక్ష్మి పథకంతో ఉపాధి కోల్పోయి కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితుల నెలకొన్నాయన్నారు. మహాలక్ష్మి పథకం అమలైన నాటి నుంచి నేటివరకు దాదాపు 142మంది ప్యాసింజర్ ఆటోడ్రైవర్లు ఉపాధి కరువై ఇంటి అద్దెలు, పిల్లలను చదవించుకోలేక, ఆటో ఫైనాన్స్ వారికి డబ్బులు చెల్లించలేక అప్పుల బాధతో ఇల్లు గడవని పరిస్థితులతో ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ఆత్మహత్యలకు పాల్పడిన ఆటోడ్రైవర్ల కుటుంబాలకు ప్రభుత్వం రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల సంక్షేమానికి రూ.1000కోట్లు కేటాయించి సంక్షేమ బోర్డు కోటాయించాలన్నారు. మహాలక్ష్మి పథకంతో ఉపాధి కోల్పోతున్నామని రాష్ట్ర వ్యాప్తంగా ఆటో యూనియన్స్‌లో బంధుకు పిలుపునిస్తే ప్రభుత్వం దిగివచ్చి కొన్ని హామీలను ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18నెలలు పూర్తి అవుతున్న హామీలను అమలుచేయలేదన్నారు. ఆటో కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రభుత్వం కల్పించాలన్నారు. థర్డ్ పార్టీ ఇన్సురెన్స్‌ను ప్రభుత్వం చెల్లించాలని ప్యాసింజర్ ఆటోడ్రైవర్లందరికి సంవత్సరానికి రూ.12వేలు కాకుండా రూ.15వేల ఆర్థిక సహాయం అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్, ప్యాసింజర్ ఆటో యూనియన్ నాయకులు కన్యం శ్రీనివాస్, పులి నాగరాజు, సలీం, గాండ్ల శ్రీనివాస్, చింత విక్కి, మల్లా దేవరాజు, రేగుల రవి పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల్లో పరిశుభ్రత పాటించాలి

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా



గురుకులంలో టీచర్‌లతో మాట్లాడుతున్న కలెక్టర్

సిరిసిల్ల రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : గురుకుల పాఠశాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టడంతోపాటు పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అదేశించారు. సిరిసిల్ల అర్బన్ పరిధిలోని చిన్నబోనాల సాంఘిక సంక్షేమ గురుకులం, పెద్దూర్‌లోని మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల పాఠశాలతో పాటు సిరిసిల్ల పట్టణంలోని మహాత్మాజ్యోతిబాపూలే బాలికల వసతిగృహం, తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మైనార్టీ బాలికల వసతిగృహం, బద్దెనపల్లి, నేరేళ్ల బాలికల రెసిడెన్షియల్ విద్యాలయాలను గురువారం సాయంత్రం కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా తనిఖీలు చేపట్టారు. ఆయా పాఠశాలలు, వసతి గృహాల పరిసరాలు, వంట గదులు, నిలువ చేసిన ఆహార పదార్థాలు, పళ్లను పరిశీలించారు. మండెపల్లిలోని మైనార్టీ బాలుర వసతిగృహంలో సౌకర్యాలు సరిపడా లేకపోవడంతో వారిని కేంద్రీయ విద్యాలయానికి సంబంధించిన గత భవనాన్ని వినియోగించాలని సూచించారు. పెద్దూర్, మండెపల్లిలోని ఆర్‌వో ప్లాంట్‌లను రెండు రోజుల్లో వినియోగంలోకి తీసుకరావాలని ఆదేశించారు. తాజా నాణ్యమైన కూరగాయలు, పళ్లు నిత్యం అందుబాటులో ఉంచాలని అధికారుకుల సూచించారు. మోనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు వడ్డించాలని సూచించారు. హాస్టల్ ఆవరణంతోపాటు వంట గదులు ఖచ్చితంగా శుభ్రంగా ఉంచాలని నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిసరాల పరిశుభ్రత కోసం మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులతో పనులు చేయించుకోవాలన్నారు. పాఠశాలల్లో సంక్షేమ వసతి గృహాల్లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజులు అందిస్తున్న భోజనంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సామాగ్రి అవసరం ఉంటే తన దృష్టికి తీసుకరావాలని సూచించారు. మహిళా సంక్షేమ వసతిగృహాల్లో అందరు మహిళా సిబ్బంది ఉండాలని, అలాగే మిగతా వసతి గృహాల్లో పనిచేసే సిబ్బంది స్థానికంగానే నివాసం ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వినోద్‌కుమార్, డీపీఆర్‌వో శ్రీధర్‌వంగరి తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రమ



కరపత్రాలు, బుక్‌లెట్‌లను ఆవిష్కరిస్తున్న నాయకులు

సిరిసిల్ల రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : దేశవ్యాప్తంగా ఈనెల 9న చేపట్టే సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌వి రమ కోరారు. సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌లోని అమృత్‌లాల్‌శుక్లా కార్మిక భవనంలో గురువారం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కేంద్రంలో అధికారంలోఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలపై ఈ నెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించిన కరపత్రాలు, బుక్‌లెట్‌లను నాయకులతో కలిసి రాష్ట్ర కార్యదర్శి రమ ఆవిష్కరించారు. ఈసందర్భంగా రమ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మికవర్గ హక్కులను కాలరాస్తూ కార్మికులను కట్టుబానిసలు చేసే విధానాలను అవలంభిస్తుందని మండిపడ్డారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. ఈ నాలుగు లేబర్‌కోడ్‌లు గనుక అమలు అయితే కార్మికులకు సంఘాలు పెట్టుకునే హక్కు లేకుండా, సమ్మె చేసే హక్కు లేకుండా పనిగంటల పెంపు కార్మికులకు భద్రత లేకుండా పోతుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 9న చేపట్టిన సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ, జిల్లా ఆఫీస్ బేరర్స్ గుర్రం అశోక్, అన్నల్‌దాస్ గణేస్, సూరం పద్మ, శ్రీరాముల రమేష్‌చంద్ర, గీస బిక్షపతి, నక్క దేవదాస్, దాసరి రూప, సావనపల్లి రాములు, కోలా శ్రీనివాస్, జిందం కమలాకర్, ఒగ్గు గణేష్, భారతి, చంద్రకళ, లత, ప్రభాకర్, నర్సయ్య, పోచమల్లు పాల్గొన్నారు.

సబ్సిడీ స్కీంలను సద్వినియోగం చేసుకోవాలి

గిరిజన సంక్షేమ శాఖ ప్రోగ్రాం ఆర్గనైజర్ శ్యామల



దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

వీర్నపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించే సబ్సిడీ స్కీంలను సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ ప్రోగ్రాం ఆర్గనైజర్స్ శ్యామల, తిరుపతి అన్నారు. వీర్నపల్లి మండలం సీతారాంనాయక్ తండా గ్రామంలో పీఎం జన జాతీయ గౌరవ్ వర్ష్ వేడుకల్లో భాగంగా దర్తీ ఆబా జన్ భగీదరా అభియాన్ అవగాహన శిబిరాన్ని గురువారం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా గిరిజనుల వికాసానికి సంబంధించిన పథకాలపై సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో గిరిజనులకు వివరించారు. ప్రతిఒక్కరూ ఆర్థిక అభ్యున్నతిని సాధించాలని పిలుపునిచ్చారు. గిరిజనులు అభివృద్ధి చెందడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్ పేర్కొన్నారు. అనంతరం ఆధార్ కార్డు, వృద్ధ్యాప్య, వితంతు పింఛన్, రేషన్ కార్డు, వివిధ రకాల దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ముక్తార్ పాషా, ఎంపీడీవో అబ్దుల్ వాజీద్, వ్యవసాయ అధికారి జయ, ఐకేపీ ఏపీఎం నర్సయ్య, ఎంఈవో తుమ్మ శ్రీనివాస్, టీజీ బ్యాంక్ మేనేజర్ సంతోష్, ఎంఎల్‌హెచ్‌పీ లక్ష్మీప్రసన్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోషిణి, ఈడీఎం సిబ్బంది శ్యాంకుమార్, అటవీ బీట్ అధికారి వేణు, ఉపాధిహామీ టీఏ అనిత, సీసీ శ్యామల, అంగన్‌వాడీ టీచర్ మంజుల, పంచాయతీ కార్యదర్శి సుష్మ, వివిధ శాఖల సిబ్బంది, గిరిజనులు పాల్గొన్నారు.

వేములవాడలో ప్రైవేటు లాడ్జి సీజ్

వేములవాడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : వేములవాడ పట్టణంలోని జాతర గ్రౌండ్‌లో గల ఓ ప్రైవేటు లాడ్జిని సీజ్ చేసినట్లు వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాయిచరణ్ అనే వ్యక్తి ఆధ్వర్యంలోని ఈ లాడ్జిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. వేములవాడ మున్సిపల్ టీపీవో అభినవ్, టీపీఎస్ వినోద్, ఆర్ఐ శ్రీనివాస్, కానిస్టేబుల్ పాషా నేతృత్వంలో లాడ్జిని సీజ్ చేసినట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గంగాధర, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్సపొందుతూ మృతిచెందినట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. ఆయనకథనం ప్రకారం.. జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన వేముల రవి(42), తన కొడుకు, తమ్ముడితో కలిసి టీఎస్ 21ఎఫ్ 0742నంబరు గల ద్విచక్రవాహనంపై గతనెల 30న కరీంనగర్ నుంచి జగిత్యాల వస్తున్నారు. వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని గంగాధర మండలం మధురానగర్ శివారులో కరీంనగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు(టీజీ 02టీ 1770) సైడు నుంచి ఢీకొట్టింది. దీంతో బైకుపైనున్న ముగ్గురు కిందపడగా రవికి బలమైన గాయాలతో తీవ్ర రక్తస్రావమైంది. గాయపడిన బాధితులను కరీంనగర్‌కు తరలించగా రవి చికిత్సపొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుడు రవి తండ్రి వేముల లచ్చయ్య ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఒంటరితనం భరించలేక బలవన్మరణం

ఇల్లంతకుంట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గాలిపల్లి గ్రామానికి చెందిన దండు శ్రీనివాస్(40) అనేవ్యక్తి ఒంటరితనం భరించలేక క్రిమిసంహారక మందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. దండు శ్రీనివాస్ వివాహం అనంతరం కొద్దిరోజులకే విడాకులు తీసుకున్నాడు. గత 13 సంవత్సరాలుగా తంగళ్లపల్లి మండలం చీర్లవంచ గ్రామంలో తన అక్క రాజవ్వ వద్ద ఉంటున్నాడు. కళ్లు సరిగా కనిపించకపోవడం, జీవితంపై విరక్తి చెంది రెండు రోజుల క్రితం తన అన్న ఉండే గాలిపల్లి గ్రామానికి వచ్చాడు. బుధవారం అర్ధరాత్రి ఇంట్లో క్రిమిసంహారక మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి అన్న ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పురుగుల మందు తాగిన మహిళ

● చికిత్స పొందుతూ మృతి

ఇల్లంతకుంట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిప్పాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఏగుర్ల శైలజ(28) అనే వివాహిత చికిత్స పొందుతు మృతిచెందింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. శైలజ బుధవారం ఇంట్లో క్రిమిసంహారక మందుతాగి అపస్మారక స్థితికి చేరుకోగా ఎల్లారెడ్డిపేటలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ గురువారం మృతిచెందింది. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతురాలికి 17 నెలల కుమారుడు ఉన్నాడు. ఎస్సై సిరిసిల్ల అశోక్‌ను వివాహిత మృతిపై వివరణ కోరగా ఎవరూ ఫిర్యాదు చేయలేదని తెలిపారు.

ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య

ధర్మపురి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి పట్టణంలోని ఒడ్డెరకాలనీకి చెందిన అలకొండ శ్రీవాణి(32) అనేవివాహిత బుధవారం రాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ ఉదయ్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. బోయిన్‌పెల్లి మండలంలోని విలాసాగర్‌కు చెందిన శ్రీవాణికి 15ఏళ్లక్రితం ధర్మపురికిచెందిన అలకొండ సమ్మయ్యతో వివాహం జరిగింది. వివాహం జరిగిన కొత్తలో భార్యాభర్తల మధ్య గొడవల వల్ల పెద్దమనుషుల సమక్షంలో పరిష్కరించుకున్నారు. ఈనెల 2న ఇంటిలో పిల్లలతో గొడవపడి శ్రీవాణి క్షణికావేశంలో తనచీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుంది. చుట్టుపక్కల ఉన్న బంధువులు కిటికీలు పగులగొట్టి లోనికి ప్రవేశించి వెంటనే ఆమెను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియదని అన్నారు. మృతురాలు శ్రీవాణి తండ్రి సంపంగి నర్సయ్య ఫిర్యాదు మేరకు శవపంచనామా జరిపి పోస్టుమార్టం కోసం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి పంపించినట్లు ఆయన తెలిపారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

రుద్రంగి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రుద్రంగి మండలకేంద్రం శివారులో గురువారం ఉదయం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. మండలకేంద్రం శివారులోని పల్లెప్రకృతి సమీపంలోని గుట్ట ప్రాంతంలో ఓచెట్టుకు ఉరివేసుకొని ఉన్న వ్యక్తి మృతదేహం లభ్యమైంది. గొర్లకాపరి ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికివెళ్లి పరిశీలించారు. మృతదేహం కుళ్లిపోవడంతో తల చెట్టుకు వేలాడుతుండగా, మొండెం కిందపడి గుర్తుపట్టలేని స్థితిలో ఉందని పోలీసులు తెలిపారు. మృతుడు ఫుల్ చేతుల షర్టు, నీలి రంగు డబ్బాల లుంగీ ధరించి ఉన్నాడు. మృతుడు సుమారు 30రోజుల క్రితంచనిపోయి ఉండవచ్చని ఎస్ఐ తెలిపారు. గుర్తుతెలియని, అనుమా నాస్పద మృతికింద కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రెండు వేర్వేరు కేసుల్లో ముగ్గురు నిందితులకు జైలుశిక్ష

కరీంనగర్ క్రైం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ పోలీసు ఠాణాలో గతంలో నమోదైన రెండువేర్వేరు కేసుల్లో ముగ్గురు నిందితులకు జైలు శిక్ష విధిస్తూ గురువారం కరీంనగర్ సెకండ్ అడిషనల్ జేఎంఎఫ్‌సీ కోర్టు జడ్జి జె వెంకటసత్యరాజకిరణ్ తీర్పు వెలువరించారని కరీంనగర్ రూరల్ సీఐ ఎ నిరంజన్‌రెడ్డి తెలిపారు. వల్లంపహడ్‌కు చెందిన ఒడ్నాల రవీందర్ కొడుకుకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని 1లక్షా 20వేల రూపాయలు తీసుకుని మోసం చేసిన కేసులో నిందితులు వొడ్నాల శ్రీనివాస్, కరీంనగర్‌కు చెందిన పెంచాల మాధవ్‌లకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, 2 వేల రూపాయల జరిమానాను కోర్టు విధించిందని సీఐ తెలిపారు. అదే విధంగా కరీంనగర్ రూరల్ మండల పరిధిలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతికి కారణమైన లారీడ్రైవర్ మానకొండూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన మాదాసు తిరుపతికి కోర్టు ఏడాది జైలుశిక్ష, వెయ్యిరూపాయల జరిమానా విధించిందని సీఐ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ నేరాలకు పాల్పడిన నిందితులను అరెస్టు చేయడమే కాకుండా, వారికి తగిన శిక్షలు పడే విధంగా సాక్షులను కోర్టులో ప్రవేశపెడుతున్నా మని అన్నారు.

అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు

రాయికల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాయికల్ మండలం కట్కాపూర్-తాట్లవాయి గ్రామాల మధ్య గురువారం ఆర్టీసీబస్సు అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. ప్రయాణికులకు ఎలాంటిగాయాలు కాకపో వడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. జగిత్యాల నుంచి దావన్‌పెల్లి వెళ్తున్న ఆర్టీసీబస్సు గురువారం సాయంత్రం దావన్‌పెల్లినుంచి తాట్ల వాయికి వస్తుండగా అదుపుతప్పి రోడ్డుకు పక్కకు దూసుకెళ్లింది. వర్షాల వల్ల రోడ్డు పూర్తిగా చెడిపోవడంతో బస్సు అదుపు తప్పిందని డ్రైవర్ తెలిపాడు.

మోతాదు మించితే ప్రమాదమే..



యూరియా వినియోగంపై అవగాహన సదస్సులు

రైతులను చైతన్యపరుస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

కోరుట్ల రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సాగులో మోతాదును మించి యూరియాను వినియోగిస్తే జరిగే నష్టాన్ని అన్నదాతలకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. వ్యవసాయ ప్రాంతీయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలతో ప్రతీ గ్రామంలో రైతులకు సాగులో పాటించాల్సిన మెళకువలపై అవగాహన కల్పిస్తూ చైతన్యం నింపుతున్నారు. ఏ పంటకు ఎప్పుడెప్పుడు ఎంత యూరియా వాడాలనే అంశాలపై రైతు వేదికల్లో సమావేశాలు నిర్వహిస్తు న్నారు. వివిధ క్లస్టర్లలో నమోదైన రైతు ఫోన్ నంబ ర్లకు మెస్సేజ్‌లు వచ్చేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

వరికి యూరియా వాడే విధానం..

వరి పంటకు మూడు దశల్లో యూరియా వాడాలి. నాటిన సమయంలో లేదా 20 రోజుల తరువాత ఎకరానికి 30 కిలోల యూరియా వేయాలని శాస్త్రవే త్తలు సూచిస్తున్నారు. రెండో దఫా 35 రోజుల నుంచి 40 రోజుల మధ్య 30 కిలోలు వాడాలి. మూడో వంతు యూరియా 55 నుంచి 60 రోజులకు గుత్తి ఏర్పడే దశలో 30కిలోలు వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

మొక్కజొన్న పంటకు...

ఎకరానికి 90 కిలోల నుంచి 100 కిలోలు వివిధ దశల్లో వేయాలి. విత్తే సమయంలో 20 కిలోల యూరియా, 25 రోజుల నుంచి 30 రోజుల వద్ద ఎదుగుదల దశలో 40 కిలోలు వాడాలి. 45 రోజుల నుంచి 50 రోజుల వద్ద పుష్ప దశలో 40 కిలోల యూరియాను వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

పసుపు పంటకు...

ఎకరానికి 60 కిలోలు వాడాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. మొలక వచ్చిన 30 రోజుల తర్వాత మొదటి మోతాదు 30 కిలోలు, 60 నుంచి 75 రోజుల సమయంలో రెండో విడత 30 కిలోల వాడాలని సూచి స్తున్నారు. ఎక్కువ నత్రజనక వాడకం వలన ఆకుల అభివృద్ధి ఎక్కు వై వేర్ల అభివృద్ధి తక్కువ అవుతుందని శాస్త్రవేత్తలు హెచ్చరి స్తున్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్నాం

నాగమణి, మండల వ్యవసాయ అధికారి, కోరుట్ల



యూరియా వినియోగంపై గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాం. అన్ని పంటల సాగుపై అవగాహన ఉండే విధంగా వ్యవసాయ శాస్త్రవేతలతో అవగాహన సదస్సులు నిర్వహిస్తూ అన్నదాతల్లో చైతన్యం నింపుతున్నారు. ప్రతి రైతుకు సాగులో మెళకువలు వివరిస్తున్నాం.

శాస్త్రవేత్తల సూచనలు పాటించాలి

షమీనా, ఏఈవో




సాగులో మెళకువలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తున్నాం. అంతర్ పంటల సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నాం. రైతులు శాస్త్ర వేత్తల సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలి.



ఎస్సారెస్పీకి పెరుగుతున్న వరద

● ప్రాజెక్టులోకి 8,718 క్యూసెక్కుల నీరు రాక



శ్రీరాంసాగర్ ప్రాజెక్టు డ్యామ్

జగిత్యాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి గురువారం వరద నీరు పెరుగుతోంది. డ్యామ్‌లోకి 8,718 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు తోడు బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో గోదావరి నీరు ప్రాజెక్టులోకి వస్తోంది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీల సామర్థ్యంకు గానూ ప్రస్తుతం 17.103 టీఎంసీల నీరు నిల్వఉంది. గత యేడాది ఇదే సమయానికి ప్రాజెక్టులో 11.126 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాగా మిషన్ భగీరథ అవసరాలకు, ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 635 క్యూసెక్కుల నీటిని వదిలారు. జూన్1 నుంచి ఇప్పటివరకు ప్రాజెక్టులోకి 6.080 టీఎంసీల వరద నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు నుంచి వివిధ అవసరాల నిమిత్తం 1.765 టీఎంసీల నీటిని వ్యయం చేశారు.

త్వరలో రాజన్న ఆలయ విస్తరణ పనులు

● గోశాల నిర్మాణానికి 40 ఎకరాల స్థల సేకరణ ● ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న తుని పీఠాధిపతి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయవిస్తరణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. తుని పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామితో కలిసి ఆయన రాజరాజేశ్వరస్వామిని గురువారం దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో రాజరాజేశ్వర వేద ఆగమ సంస్కృత విద్యాలయట్రస్ట్ ఆధ్వర్యంలో పార్వతి రాజరాజేశ్వర అఖిలభారత వేదశాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సును ప్రారంభించారు. సదస్సులో భాగంగా వేదపండితులకు చతుర్వేద స్మార్త పరీక్షలు నిర్వహించి వారికి పట్టాలు అందజేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో తిరుమల తిరుపతిలో నిర్వహించే పరీక్షలు ఇప్పుడు రాజన్న సన్నిధిలో నిర్వహించడం ఈ ప్రాంతవాసుల అదృష్టమన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్షలు ఇక్కడ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇంతటి కార్యక్రమానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖకు ధన్యావాదాలు తెలుపుతున్నావన్నారు. భారతదేశం సంప్రదాయాలకు ప్రతీక అని, నాలుగు వేదాలు చదివే పాఠశాల కేవలం వేములవాడ లోనే ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల దేశవ్యాప్తంగా రాజరాజేశ్వరస్వామి దేవస్థానానికి మరింత ప్రచారం లభిస్తుందన్నారు. రాజరాజేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేకదృష్టి సారించిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో సువిశాలమైన గోశాల నిర్మాణానికి 40 ఎకరాల స్థలసేకరణ చేశామన్నారు. గత అసెంబ్లీ సమావేశాలలోనే వేములవాడలో వేద యూనివర్సిటీ ఏర్పాటుచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరామన్నారు. తుని పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామి మాట్లాడుతూ రాజరాజేశ్వరస్వామి ఆలయం ప్రముఖపుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోందన్నారు. పలుమార్లు స్వామివారి దర్శనం చేసుకున్నామన్నారు. ప్రభుత్వం తలపెట్టిన ఆలయ అభివృద్ధి పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా జరగాలన్నారు. ఆలయ ఈవో రాధాబాయి, ఆలయ అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

వైభవంగా జగన్నాథ రథయాత్ర



రాయికల్‌లో రథయాత్రలో పాల్గొన్న భక్తులు

రాయికల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాయికల్ పట్టణంలో గురువారం జగన్నాథ రథయాత్ర వైభవంగా జరిగింది. మెట్‌పల్లిలోని ఇస్కాన్ మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రథయాత్ర పట్టణంలోని బస్టాండ్ నుంచి ప్రారంభమై గాంధీ చౌక్, పటేల్ విగ్రహం మీదుగా మార్కండేయ దేవాలయ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి రథయాత్రలోపాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల ఆందోళన



ఇబ్రహీంపట్నంలో సహకార సంఘం వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

ఇబ్రహీంపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం వద్ద గురువారం యూరియా కోసం రైతులు ఆందోళనకు దిగారు. కొంతమందికే యూరియా ఇచ్చి స్టాక్ అయిపోయిందని సిబ్బంది చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం యూరియా కొరత లేకుండా చూడాలని ప్రభుత్వం ఆదేశించినా క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి వేరుగా ఉందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. సరిపడా యూరియా తెప్పించడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని రైతులు విమర్శించారు. ఈ విషయమై ప్రాథమిక సహకార సంఘం సీఈవోను వివరణ కోరగా కేంద్రానికి 450 సంచుల యూరియా వచ్చిందని, ఒక్కొక్క రైతుకు మూడు సంచుల చొప్పున ఇచ్చామన్నారు. రెండు రోజుల్లో రైతులకు సరిపడా యూరియా తెప్పిస్తున్నట్లు సీఈవో తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత



యజమానికి సెల్‌ఫోన్ అందజేస్తున్న కరీంనగర్ రూరల్ సీఐ ఎ నిరంజన్‌రెడ్డి

కరీంనగర్ క్రైం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ పోలీసులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను గుర్తించి బాధితుడికి అందజేశారు. సప్తగిరికాలనీకి చెందిన అబ్దుల్‌రెహమాన్ తన స్మార్ట్‌ఫోన్‌ను 2024సెప్టెంబరు2న కరీంనగర్‌రూరల్ మండలం నగునూరు గ్రామంలో పోగొట్టుకున్నాడు. వెంటనే ఆయన రూరల్‌పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన రూరల్‌పోలీసులు, సీఈఐఆర్ టెక్నాలజీని ఉపయోగించి ఫోన్‌ఆచూకీ గుర్తించారు. పోగొట్టుకున్నఫోన్ కరీంనగర్‌లోని కశ్మీర్‌గడ్డప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. ఆ సెల్‌ఫోన్‌ను ఇప్పటివరకు ఉపయోగించిన వ్యక్తి ఫోన్‌ను పోలీసులకు అప్పగించాడు. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న అబ్దుల్ రెహమాన్‌ను కరీంనగర్‌రూరల్ పోలీసుఠాణాకు పిలిపించారు. రూరల్ సీఐ ఏ నిరంజన్‌రెడ్డి ఫోన్‌ను తిరిగి అతడికి అప్పగించారు. ఫోన్‌ను ట్రేస్ చేయడంలో కృషిచేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సీఐ ప్రత్యేకంగా అభినందించారు.

ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్థులు

వీణవంక, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో గురువారం గ్రామస్థులు ఇసుకలారీలను అడ్డుకున్నారు. దాదాపు ఆరుగంటలపాటు లారీలను నిలిపివేశారు. కొండపాక గ్రామంలోని మానేరువాగు క్వారీలో తమ గ్రామస్థులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. వారంక్రితం ధర్నా చేసిన గ్రామ స్థులను అధికారులు క్వారీ యాజమానులతో మాట్లాడి ఉపాధి కల్పిస్తామని తెలిపారని అన్నారు. అయితే ఇప్పటి వరకు తమకు ఎలాంటి ఉపాధి కల్పించలేదని అన్నారు. ఆరు గంటలపాటు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు.




హిమ్మత్‌నగర్‌లో ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్థులు

మళ్లీ మొదలవనున్న కల్వర్టు కష్టాలు

● హైలెవల్ వంతెనలు నిర్మించాలని ప్రజల డిమాండ్

గన్నేరువరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం మొదలవడంతో మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న లోలెవల్ కల్వర్టులతో ఈ ఏడాది కూడా కష్టాలు తప్పేలా లేవు. మండల కేంద్రంలోని చెరువువద్ద ఉన్న లోలెవల్ కల్వర్టు రెండువైపులా కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. వర్షాలు బాగా కురిసి చెరువు నిండి కల్వర్టుపై నీరు ప్రవహిస్తే కల్వర్టు కొట్టుకుపోయే పరిస్థితి నెలకొంది. ప్రతి వర్షాకాలం మండలంలోని జంగపల్లి నుంచి హన్మాజిపల్లి ఎక్స్‌రోడ్డు మధ్యలో ఉన్న లోలెవల్ కల్వర్టు, అలాగే పారువెల్ల నుంచి ఖాసీంపేట గ్రామాల మధ్యన ఉన్న కల్వర్టు, గన్నేరువరం చెరువు వద్ద ఉన్నకల్వర్టువద్ద నీటి ప్రవాహం పెరిగి రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఇటీవల గుండ్లపల్లి నుంచి గునుకుల కొండాపూర్ వరకు నిర్మించిన డబుల్ రోడ్డులో సైతం గునుకుల కొండాపూర్‌వద్ద కల్వర్టు నిర్మించకుండానే మట్టినిపోసి వదిలేశారు. దీంతో చిన్నపాటి వర్షాలకే మట్టి రోడ్డుకు గండిపడుతోంది. భారీవర్షాలు కురిస్తే రోడ్డు కొట్టుకుపోయే ప్రమాదం పొంచి ఉన్నది. ప్రతియేడు ఆయాకల్వర్టులు దాటడా నికి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఆయా కల్వర్టుల వద్ద హైలెవల్ బ్రిడ్జిలను నిర్మించి సమస్యలను తీర్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.



గన్నేరువరం చెరువు వద్ద ప్రమాదకరంగా రెండు వైపులా కుంగిన లోలెవల్ కల్వర్టు



గునుకుల కొండాపూర్ వద్ద వరద నీటితో గండికొట్టిన మట్టి రోడ్డు

రేపు ఉమ్మడి జిల్లా బాలికల ఫుట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు

మార్కండేయకాలనీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఫుట్‌బాల్ జట్టు ఎంపికకు అర్హులైన అభ్యర్థులకు ఈనెల 5న గోదా వరిఖని సింగరేణి జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో పోటీలు నిర్వ హించనున్నట్లు ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గణపతి ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఆధార్‌కార్డు, వయసు ధ్రువీకరణ పత్రం, నాలుగు పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోలు, ఫుట్‌బాల్ కిట్‌తో హాజరు కావాలని సూచించారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల9న మంచి ర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులు జనవరి 1, 2009 నుంచి డిసెంబర్ 31,2011మధ్య జన్మించిన వారు అర్హులని, ఇతర వివరాలకు 9550903088, 9908839896 నంబర్లో సంప్రదించాలని కోరారు.

60 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

● గొల్లపల్లిలో టాస్క్‌ఫోర్సు పోలీసుల దాడులు

● రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు



స్వాధీనపర్చుకున్న బియ్యం

ఎల్లారెడ్డిపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తే కఠినచర్యలు తప్పవని టాస్క్‌ఫోర్సు సీఐ నటేశ్ హెచ్చరించారు. ఎస్పీ మహేశ్ బీ గితే ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లిలో బుధవారం స్థానిక పోలీసులతో కలిసి ఆయన మెరుపు దాడులు నిర్వహించారు. గ్రామంలోని బీనవేని దేవయ్య ఇంటిలో అక్రమంగా నిల్వచేసిన 60 క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నారు. దేవయ్య తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇతర పట్టణాలకు తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నాడని గుర్తించారు. పేదలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యం అక్రమ రవాణాచేస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. పేదల బియ్యంపై నిరంతరం నిఘాను తీవ్రతరం చేసి దాడులు నిర్వహించి అడ్డుకట్ట వేస్తామని పేర్కొన్నారు. ఎవరైనా పీడీఎస్ బియ్యం అమ్మినా, కొనుగోలు చేసిన తమకు ప్రజలు సమాచారం అందించాలని టాస్క్‌ఫోర్సు సీఐ నటేశ్ కోరారు. కేసు నమోదు చేశామని స్థానిక పోలీసులు వివరించారు. దాడుల్లో టాస్క్‌ఫోర్సు సిబ్బంది తిరుపతి, రాజేశ్, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


shanthi TALKIES
MYTHRI
RELEASING TODAY
SIDDHARTH
SARATH KUMAR
3BHK
'Every Ordinary Family has an Extraordinary Story'
WRITER - DIRECTOR SRI GANESH
PRODUCED BY ARUN VISWA
PRODUCED BY ARUN VISWA


ప్రపంచవ్యాప్తంగా
నేడే
విడుదల
జురాసిక్ వరల్డ్
IN CINEMAS JULY 4
RELEASING IN ENGLISH, HINDI, TAMIL AND TELUGU
IN 3D
UNIVERSAL


ANIL SUNKARA
PROUDLY PRESENTS
SKYLINE MOVIES
SHOW TIME
నేడే
విడుదల
WRITTEN & DIRECTED BY
MADHAN DAKSHINAMOORTHY
PRODUCER
KISHORE GARIKIPATI (G K)


ప్రపంచవ్యాప్తంగా
జూలై
11
విడుదల
IT BEGINS
A JAMES GUNN FILM
DC STUDIOS
సూపర్‌మ్యాన్
SUPERMAN
ONLY IN CINEMAS JULY 11
IN ENGLISH, HINDI & TELUGU
IN 3D & IMAX 3D
REAL D 3D
Dolby Cinema
IMAX
WARNER BROS. PICTURES RELEASE THROUGH NVR CINEMA - 9966963111


SMT.ANITHA PRESENTS
SRI VENKATESWARA CREATIONS
DIL RAJU PRODUCTION
T SERIES
నేడే
విడుదల
NITHIIN
తమ్ముడు
SRIRAM VENU
RAJU SHIRISH
K V GUHAN B.AJANEESH LOKNATH SH.PRAWIN PUDI G M SEKHAR

గంభీరావుపేట మండల బీజేపీ కార్యవర్గం

గంభీరావుపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : గంభీరావుపేట మండల బీజేపీ కార్యవర్గాన్ని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కోడె రమేష్ ప్రకటించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆదేశాల మేరకు మండల శాఖ కార్యవర్గాన్ని నియమించినట్టు కోడె రమేష్ వెల్లడించారు. బీజేపీ మండల శాఖ ఉపాధ్యక్షులుగా దుంపటి ఎల్లెందర్, శీతల మోహన్, బిద్ది నర్సింలు, ఇర్రి గణేష్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులుగా తొట్ల మల్లేశ్‌యాదవ్, నామపురం విగ్నేష్‌గౌడ్, కార్యదర్శులుగా కావేటి దుర్గేష్‌యాదవ్, ఎన్ దేవరాజు, తోక స్వామి, బూరవేణి మహేష్‌యాదవ్, కోశాధికారిగా గుర్రం నాగరాజుగౌడ్‌లను నియమించారు. వీరితో పాటు 23 మంది కార్యవర్గ సభ్యులను నియమించినట్టు మండల బీజేపీ అధ్యక్షుడు కోడే రమేష్ తెలిపారు.

మురుగు కాలువలు శుభ్రం..

- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన



గంభీరావుపేటలో మురుగు కాలువను శుభ్రం చేస్తున్న సిబ్బంది

గంభీరావుపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గంభీరావుపేట మండల కేంద్రంలోని ఎల్లమ్మ కాలనీలోని గురువారం మురికి కాలువలను శుభ్రం చేశారు. ఎల్లమ్మ కాలనీలో మురికి కాలువలు చెత్తాచెదారంతో నిండి అధ్వానంగా మారాయనే శీర్షిక గురువారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైంది. దీనిపై ఎంపీవో సుదాకర్, ఈవో వినీల్‌రెడ్డిలు స్వయంగా పరిశీలించి, సిబ్బందిని ఆదేశించారు. దీంతో ఎల్లమ్మ కాలనీలో మురికి కాలువలను పారిశ్యుద్ధ సిబ్బంది శుభ్రం చేశారు.

మొక్కలు ఎండిపోకుండా చూడాలి



ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న అధికారులు

చందుర్తి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో రాధ నిర్వాహకులకు సూచించారు. చందుర్తి మండలం మర్రిగడ్డ, లింగంపేట, కొత్తపేట గ్రామాలలో ఉపాధి హామీ నర్సరీలను, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను ఎంపీడీవో రాధ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనితీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు ప్రతిరోజు హాజరయ్యేలా చూడాలని, గర్భిణులకు బాలింతలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. ఆమె వెంట ఎంపీవో ప్రదీప్ కుమార్ ఉన్నారు.

కేటీఆర్ సేన మండేపల్లి అధ్యక్షుడిగా ప్రశాంత్

తంగళ్లపల్లి, జూలై 3(ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండలం మండేపల్లి కేటీఆర్ సేన అధ్యక్షుడిగా బండి ప్రశాంత్‌ను నియమించారు. గురువారం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి కేటీఆర్ సేన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క రవి, మండల ప్రధాన కార్యదర్శి మదన్‌రెడ్డి, నాయకులు బుస్స లింగం తదితరులు పాల్గొన్నారు.

జోరుగా అక్రమ ఇసుక రవాణా..

- అడ్డుకున్న గ్రామస్థులు



గ్రామస్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్

వేములవాడ రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : లింగంపల్లి గ్రామంలో జోరుగా ఇసుక రవాణా జరుగుతందని, దీంతో భూగర్భ జలాలు పడిపోయే ప్రమాదముందని గ్రామస్థులు గురువారం ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్నారు. గ్రామంలోని ఇసుక రిచ్‌లో పెద్ద ఎత్తున అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని అధికారులు తక్షణమే స్పందించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. దీంతో తహసీల్దార్ అబూబాకర్ సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్థులతో మాట్లాడారు. ఇసుక రవాణాలో కొంత అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించామని ఆయన తెలపడం, ట్రాక్టర్ యజమానులను హెచ్చరికలతోనే సరిపెట్టడం ప్రజలను విస్మయానికి గురిచేస్తోంది.

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల నమోదు పెంచాలి

- సీడీపీవో ఉమారాణి



సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో

ఇల్లంతకుంట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లల నమోదు శాతాన్ని పెంచాలని సీడీపీఓ ఉమారాణి సూచించారు. మండలంలోని కందికట్కూర్, నారెడ్డిపల్లె, పందలాపూర్, వంతడుపుల, రామోజిపేట గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. రామోజిపేట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం సెక్టార్ సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు 5సంవత్సరాల లోపు పిల్లల బరువులు ఖచ్చితంగా తీసి ఎన్‌హెచ్‌టీఎస్ ఆప్‌లో నమోదు చేయాలని సూచించారు. పిల్లలకు బాలామృతాన్ని అందించాలని, ఆటపాటల ద్వారా విద్యను బోధించాలని సూచించారు. గర్భవతులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం పౌష్టిక ఆహారం అందిస్తున్నందున ప్రతి ఒక్కరు సెంటర్‌కు వచ్చేలా చూడాలని సూచించారు. సమావేశంలో సూపర్‌వైజర్ సూర్యకళ, అంగన్‌వాడీ టీచర్లు మంగ, రమాదేవి, రాజేశ్వరి, సునితాదేవి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు భరోసా..

- బాధితులకు అండగా షీ టీం బృందాలు - పని ప్రదేశాల్లో అవగాహన సదస్సులు - ఈవ్‌టీజింగ్‌పై నిఘా తీవ్రతరం..



పని ప్రదేశంలో మహిళలకు భరోసా కల్పిస్తున్న షీటీం

సిరిసిల్ల క్రైం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మహిళల భద్రతకు షీటీం భరోసానిస్తుంది. షీటీం ఆధ్వర్యంలో పట్టణాల్లోనే కాకుండా పల్లెల్లోనూ అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి మహిళల్లో చైతన్యం తీసుకువస్తున్నారు. జాతీయ ఉపాధిహామీ పనులు, కూలీ పనుల ప్రదేశాలకు షీటీం బృందం వెళ్లి ఈవ్ టీజింగ్‌పై అవగాహన కల్పిస్తుంది. రాజన్న సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా మహిళలపై ఈవ్ టీజింగ్, వేధింపులపై షీటీం నిఘా తీవ్రతరం చేసింది. జిల్లాలో మహిళలు, విద్యార్థులకు భరోసా కల్పించేందుకు దాదాపు 100కుపైగా షీటీం బృందం అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తుంది. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ పోలీస్ సబ్‌డివిజన్ ప్రాంతాల్లో రెండు షీటీం బృందాలు గ్రామీణ, పట్టణాల్లోని పనిచేసే ప్రదేశాలు, విద్యాసంస్థలు, రద్దీ ప్రదేశాల్లో అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి మహిళల్లో చైతన్యం తీసుకువస్తున్నారు. ఎవరైనా మహిళలు, విద్యార్థునులు వేధింపులకు గురైతే వెంటనే షీటీం నంబరుకు 8712656425కు ఫిర్యాదు చేయవచ్చు.

జిల్లాలో మహిళలు, విద్యార్థుల రక్షణే లక్ష్యంగా షీటీం బృందం పనిచేస్తుంది. ప్రధానంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మహిళల చట్టాలు, పోక్సో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ తదితర వేధింపులకు గురైతే ఎవరిని సంప్రదించాలనే అంశాలపై అవగాహన కల్పించి మహిళలకు, విద్యార్థినీల భద్రతకు భరోసాను ఇస్తోంది.

అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి..

- ప్రమీల, ఎఎస్ఐ, షీ టీం



అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండడం మహిళల రక్షణను ఇస్తుంది. మహిళలు అభద్రతా భావం ఎదురైనప్పుడు భయభ్రాంతులకు గురికాకూడదు. మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలి. వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దు. సోషల్ మీడియాలో పరిచయమయ్యే వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలి.

ఉద్దేశపూర్వకంగా వెంబడిస్తే చర్యలు

- మహేశ్ బి. గీతే



పనిచేస్తే ప్రదేశాలు, రోడ్డు వెళ్లేటపుడు, విద్యాసంస్థలలో మహిళలను, విద్యార్థునులను ఎవరైనా ఉద్దేశ పూర్వకంగా వెంబడిస్తే చర్యలు తీసుకుంటాం. అవహేలనగా మాట్లాడినా, ఈవ్ టీజింగ్‌కు, లైంగిక వేధింపులకు పాల్పడినా చర్యలు తప్పవు. ఇలాంటి సందర్భాలలో మహిళలు, విద్యార్థినులు, బాలికలు మౌనంగా ఉండకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలి. ఆకతాయిల పట్ల జాగ్రత్తగా ఉండాలి. జూన్ నెలలో ఈవ్‌టీజర్లపై 2కేసులు, 4 ఇ పెటీ కేసులు నమోదుచేశాం.

బాధిత కుటుంబాలను పరామర్శ

ఇల్లంతకుంట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాలలో బాధిత కుటుంభాలను జడ్పీమాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహ్మారెడ్డిలు గురువారం పరామర్శించారు. ముస్కానిపేట గ్రామానికి చెందిన సింగిరెడ్డి సంజీవరెడ్డి ఇటీవలే ప్రమాదవశాత్తు మృతి చెందగా కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. తిప్పాపూర్ గ్రామానికి చెందిన బోయిని రమేష్, దాచారం గ్రామానికి చెందిన కమలాకర్‌రావు, బర్ల రమేష్‌లు గాయపడగా పరామర్శించారు. వీరిలో మాజీ ఎంపీటీసీ బర్ల తిరుపతి, వాడె సంజీవరెడ్డి, రాగటి రమేష్, సావనపెల్లి అనీల్‌కుమార్, అవారు బాబు, కుడుముల నాగరాజు ఉన్నారు.

ఘనంగా మెకానిక్ డే..

ఇల్లంతకుంట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ మెకానిక్ దినోత్సవం సందర్భంగా ఇల్లంతకుంటలో టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. వివేకానందచౌరస్తా సమీపంలో గురువారం కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మెకానిక్ వృత్తి గౌరవప్రదమైనదన్నారు. కార్యక్రమంలో సంఘ మండల అధ్యక్షుడు కొండ్ల వెంకటరెడ్డి, నాయకులు కందుకూరి మల్లేశం, నల్ల శ్రీనివాస్, వడ్లూరి స్వామి, బట్టు ప్రసాద్, గూడ నరేందర్‌రెడ్డి, బోయిని మహేష్, కజం జయంత్‌కుమార్ పాల్గొన్నారు.

శిథిలావస్థలో కల్వర్టు



శిథిలావస్థలో ఉన్న కల్వర్టు

కోనరావుపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్టు నీటి పారుదల కాలువ కల్వర్టు శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ఖరీఫ్ సీజన్‌కు నీరు అందుతుందో, అందదో అనే ఆవేదనలో రైతులు ఉన్నారు. కోనరావుపేట మండలం నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్టు పూర్తి సామర్థ్యానికి చేరుకుంటే ఆ ప్రాజెక్టు 2500 ఎకరాలకు సాగునీరు అందిస్తోంది. అందులో కుడి కాలువ ద్వారా సుమారు 1500ఎకరాలకు ఖరీఫ్ సీజన్‌కు సాగు నీరు అందుతుంది. కానీ 7వ నంబర్ ఉపకాలువ వద్ద ఉన్న సాగు నీరు అందించే కాలువ వద్ద ఉన్న కల్వర్టు శిథిలావస్థకు చేరుకోవడంతో ఇటు వాహనదారులకు అటు రైతులకు ఇబ్బందికరంగా మారింది. ఈ కల్వర్టు కాలువలో కూలిపోయింది. దీని వల్ల 7, 8, 9వ నంబర్ కాలువల ద్వారా వ్యవసాయ భూములకు సాగు నీరు అందకుండా పోతుంది. అధికారులు స్పందించి కాలువలో కూలిన కల్వర్టును శుభ్రం చేసి ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు. కాలువలో ఉన్న పిచ్చిమొక్కలు, కూలిన సిమెంట్ పెచ్చులు తీసివేయకపోతే సాగు చేసుకోవడానికి ఇబ్బందికరంగా ఉంటుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కల్వర్టును మరమ్మతు చేయాలని రైతులు కోరుతున్నారు.

సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించుకోవాలి

- డాక్టర్ ప్రవీణ్‌కుమార్ - మరమగ్గాల కార్మికులకు అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ప్రవీణ్‌కుమార్

సిరిసిల్ల రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : సమస్యలు ఎదురైనప్పుడు కార్మికులు ఆవేశానికి లోనుకాకుండా సానుకుల దృక్పథంతో పరిష్కరించుకోవాలని న్యూర్యో సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్ కోరారు. సిరిసిల్ల పట్టణంలోని నేహ్రూనగర్‌లో గురువారం చేనేత జౌళిశాఖ, మైండ్‌కేర్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్, ప్రభుత్వ సాధారణ వైద్యశాలల ఆధ్వర్యంలో కార్మికులకు మానసిక ఆరోగ్యంపై గ్రూప్ కౌన్సెలింగ్ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ సమస్యలు ఎదురైనప్పుడు సానుకులంగా దృక్పథంతో ఆలోచించాలన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందన్నారు. సమస్యపై కాకుండా వాటి పరిష్కారం మార్గాలపై దృష్టి సారించాలన్నారు. మద్యపానానికి బానిసలు కావద్దన్నారు. మద్యంకు బానిసైన వారికి సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో తమను సంప్రదిస్తే మద్యపాన వ్యసనం నుంచి విముక్తి కల్పిస్తామన్నారు. తంబాకు తినడంతోపాటు, బీడీ, సిగరెట్లు తాగడం వల్ల అనేక శారీరక మానసిక రుగ్మతులు వస్తాయన్నారు. చెడు అలవాట్ల వల్ల గుండె, చాతీలో మంటఅల్సర్‌కాలేయం దెబ్బ తినడం, మెదడులో నరాలు దెబ్బతిని మానసిక శారీరక సమస్యలతో అనారోగ్యానికి గురవుతారని అన్నారు. సైకాలజిస్ట్ పున్నంచందర్ మాట్లాడుతూ కార్మికుల్లో ఎక్కువగా నిద్ర సమస్యలు ఉంటాయన్నారు. వాటిని పరిష్కారించేందుకు మందులు ,కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మైండ్‌కేర్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్ సిబ్బంది రాపెల్లి లత, కొండ ఉమ, బుర్ర శ్రీమతి తదితరులు పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్‌ను ప్రభుత్వం అమలుచేయాలి

- నేడు చలో సచివాలయం - డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్



మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్

సిరిసిల్ల రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను అమలు చేసి నోటిఫికేషన్‌ను విడుదల చేయాలంటూ శుక్రవారం చేపట్టిన చలో సచివాలయం కార్యక్రమానికి నిరుద్యోగులు తరలిరావాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్ కోరారు. సిరిసిల్ల పట్టణంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ ఇప్పటి వరకు కేవలం గత ప్రభుత్వ నోటిఫికేషన్‌లతో కలిపి 55వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసిందన్నారు. మిగిలిన లక్షా 45వేల ఉద్యోగాలను భర్తీ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైనే ఉందన్నారు. అదేవిధంగా జాబ్ క్యాలెండర్‌ను నామమాత్రంగా ప్రకటించి అమలు చేయడం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా కాలయాపన చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు. స్పష్టమైన జాబ్ క్యాలెండర్‌ని ప్రకటించి అమలు చేయాలని తక్షణమే ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ వేయాలని నిరుద్యోగులకు ఉపాధిని కల్పించే వరకు ప్రతినెల రూ 4వేలు నిరుద్యోగ భృతిని అమలు చేయాలంటూ శుక్రవారం చేపట్టిన చలో సచివాలయానికి జిల్లాలోని నిరుద్యోగులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ నాయక్, నాయకులు రాజు, భరత్, రాజేష్, నరేందర్, ప్రవీన్, మల్లేష్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటులో విభేదాలు

- అనుమతి లేకపోవడంతో విగ్రహాలను గ్రామపంచాయతీకి తరలించిన పోలీసులు

బోయినపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాల నిర్మాణంలో రెండు వర్గాల మధ్య విభేదాలు తలెత్తగా పోలీసులు విగ్రహాలను గ్రామపంచాయతీకి తరలించిన సంఘటన బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామంలో గురువారం జరిగింది. గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు తొలుత అప్పటి మంత్రి కేటీఆర్ భూమి పూజ చేశారు. అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరో చోట అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజలు నిర్వహించారు. దీంతో గ్రామంలోని ఇరువర్గాలు రెండు రోజుల క్రితం అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు గ్రామానికి తీసుకొచ్చారు. దీంతో అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు గ్రామపంచాయతీ అనుమతి లేదంటూ పోలీసులు రెండు విగ్రహాలను గ్రామపంచాయతీకి తరలించడం చర్చనీయాంశంగా మారింది.

తరగతుల సమయంలో విద్యార్థులతో పనులు..



పాఠశాల ఆవరణలో గడ్డిని తొలగిస్తున్న విద్యార్థులు

వేములవాడ రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : చదువును అభ్యసించాల్సిన విద్యార్థులే పాఠశాలలో పనివారయ్యారు. చదువుకునే సమయంలో పాఠశాల ఆవరణలో పనిచేసుకుంటూ కనిపించారు. నూకలమర్రి ప్రభుత్వ పాఠశాలలో గురువారం తరగతి గదిలో చదువుకునే సమయంలో విద్యార్థులు పాఠశాల ఆవరణలో పారలతో చెక్కుకుంటూ గడ్డి తొలగిస్తూ కనిపించారు. దీనిపై హెచ్‌ఎంను వివరణ కోరగా విద్యార్థులతో పని చేయిస్తున్నామనడంలో నిజం లేదని, పాఠశాలలో వారు ఆడుకునే షెటిల్ కోర్టు ఆవరణను విద్యార్థులే స్వచ్ఛందంగా శుభ్రం చేసుకున్నారన్నారు.

'ఆదర్శం'గా నిలిచారు..

(5వ పేజీ తరువాయి)

నిరంతరం శిక్షణ, సలహాలు అందిస్తున్నారు. అలాగే సామాజిక బాధ్యత కింద అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, నీటి వనరుల సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగించవద్దని, సైబర్ మోసాలకు గురికావద్దని తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. మహిళా సంఘాల సభ్యులు జీవనోపాదులు పెంచే కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తున్నందుకు అవార్డు దక్కింది.

అవార్డుకు ఎంపిక కావడం అభినందనీయం..

- సందీప్ కుమార్ ఝా, కలెక్టర్



ఇల్లంతకుంట మండలం ఆదర్శ మహిళా సమాఖ్య ఉత్తమ సేవలందించి జాతీ య స్థాయి అవార్డుకు ఎంపికవడం అభినందనీయం. మండల సమాఖ్య బాధ్యులు ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి. ఇందుకు కృషి చేసిన సభ్యులందరికీ అభినందనలు..

సంతోషంగా ఉంది..

- కట్ట సౌమ్య అధ్యక్షురాలు, ఆదర్శ మండల సమాఖ్య



ఇల్లంతకుంట ఆదర్శ మండల సమాఖ్య జాతీయ స్థాయిలో ఆత్మనిర్భర్ సంఘటన్ అవార్డుకు ఎంపిక కావడం సంతోషంగా ఉంది. మండలంలో 11వేల మంది సభ్యులు ఉన్నారు. సభ్యులు రుణాలు తీసుకొని వ్యాపార రంగాల్లో ముందుకు వెళుతున్నారు. సామాజిక కార్యక్రమాల్లోనూ సభ్యులు ఉత్సాహంగా పని చేస్తున్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి



అవగాహన కల్పిస్తున్న ఎల్లారెడ్డిపేట రూరల్ సీఐ శ్రీనివాస్

గంభీరావుపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పల్లెల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎల్లారెడ్డిపేట రూరల్ సీఐ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో గురువారం రాత్రి కమ్యూనిటీ పోలీస్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి మెసెజ్‌లు, తమ వివరాలను చెప్పాలని అడిగితే సమాచారం ఇవ్వకూడదని అన్నారు. గ్రామాల్లో నెలకొన్న మూఢ నమ్మకాల పట్ల ప్రజలు చైతన్యవంతులు కావాలన్నారు. మంత్ర, తంత్రాల పేరిట మోసం అనుమానిత వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. చట్టాలపై అవగాహన పెంచుకుని పల్లెలు ప్రశాంత వాతావరణంలో ఉండేలా చూడాలని సీఐ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రమాకాంత్, స్థానికులు పాల్గొన్నారు.

మత్తుకు బానిసలు కావొద్దు..

ఎల్లారెడ్డిపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు బానిసలయితే బంగారు భవిష్యత్తు అంధకారంగా మారుతోందని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉన్నత స్థాయిలో నిలిచిన వారి ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలన్నారు. చెడు వ్యసనాలు కలిగిన మిత్రులతో స్నేహం చేయకూడదని సీఐ శ్రీనివాస్ సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మధుమాలతి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం



పంచాయతీ కార్యదర్శిని సన్మానిస్తున్న ఎంపీడీవో

తంగళ్లపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేసిన పంచాయతీ కార్యదర్శిని ఘనంగా సత్కరించారు. తంగళ్లపల్లి మండలం దేశాయిపల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ సలీం పంచాయతీకి చెందిన వంద శాతం పన్నులు వసూలు చేశారు. వంద శాతం పన్నులు వసూలు చేసిన కారదర్శి సలీంతో పాటు సహకరించిన సిబ్బంది గోపన్నగారి హరీష్‌లను గురువారం తంగళ్లపల్లి మండల పరిషత్ కార్యలయంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంపీవో మీర్జాలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రమేశ్, కార్యదర్శులు పాల్గొన్నారు.